

www.epapersamayam.com

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

SAMAYAM

సంపుటి : 18 | సంచిక : 196 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 25 మార్చి 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## వేగంగా
# ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ

- ఈ నెల 31లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ
- భూభారతి అమల్లోకి వచ్చాక భూముల మార్కెట్ విలువ పెంపు
- రాష్ట్రవ్యాప్తంగా ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- ఇంటర్ విద్యార్హతతో వీఆర్ఏ, వీఆర్వోలకు జీపీవోలుగా అవకాశం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సమయం న్యూస్, హైదరాబాద్:** అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ వేగంగా జరుగుతోందని, ఈ నెల 31వ తేదీలోపు రుసుం చెల్లించేవారికి 25 శాతం రాయితీని అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పుడు కాకుండా.. ఇంటి నిర్మాణం సమయంలో ఎల్‌ఆర్‌ఎస్ తీసుకోవాలంటే 100 శాతం చెల్లించాల్సి ఉంటుందనే విషయాన్ని భూయజమానులు గుర్తించాలని సూచించారు. సోమవారం శాసనసభలోని తన ఛాంబర్‌లో పొంగులేటి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. "ఎల్‌ఆర్‌ఎస్ పూర్తి చేయకుండా గత ప్రభుత్వం పక్కనపెట్టింది. ప్రజాప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తి చేయడానికి సంకల్పించింది. రుసుం తీసుకోబోమని మేం ఎక్కడా చెప్పలేదు.

తరువాయి 2లో

## జస్టిస్ వర్మ
# బదిలీ



- అలహాబాద్‌కు పంపుతూ కొలీజియం నిర్ణయం
- విధులకు దూరం పెట్టిన ఢిల్లీ హైకోర్టు
- సీజేఐ నిర్ణయం భేష్: ధన్‌ఖడ్
- న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతింది: ప్రతిపక్షాలు

**సమయం న్యూస్, ఢిల్లీ:** అగ్ని ప్రమాదం సందర్భంగా ఇంట్లో కాలిపోయిన నగదు దొరికిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. 'జస్టిస్

తరువాయి 2లో



## మంత్రివర్గ విస్తరణకు
# పచ్చజెండా

- ఈ విడతలో నలుగురికి అవకాశం?
- శ్రీహరి ముదిరాజ్, రాజగోపాల్‌రెడ్డి, వివేక్, సుదర్శన్‌రెడ్డి పేర్ల పరిశీలన!
- ఆరు పదవులను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీలకు చోటు

**సమయం న్యూస్, ఢిల్లీ, హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. ప్రస్తుత విస్తరణలో నలుగురికి అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. వీటితోపాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి

తరువాయి 2లో



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మహిళా మేస్త్రీలు

- మహబూబ్‌నగర్‌లో తొలిసారి 41 మందికి శిక్షణ

**సమయం న్యూస్, మహబూబ్‌నగర్:** రాష్ట్రప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. నిర్మాణ కార్మికుల కొరత లేకుండా మహిళా తాపీమేస్త్రీలను రంగంలోకి దించుతున్నారు. రాష్ట్రంలోనే తొలిసారి వినూత్నంగా ఇళ్ల నిర్మాణం కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ద్వారా గుర్తించిన స్వయం సహాయక సభ్యులైన 41 మంది

తరువాయి 2లో

## ప్రతి ఫౌండేషన్..
# స్కూల్‌లో ఏఐ ల్యాబ్

- మధ్యాహ్న భోజనానికీ ముఖ గుర్తింపు హాజరు
- విద్యార్థుల తల్లిదండ్రులు చనిపోతే ఆ ఏడాది ఫీజు రద్దు
- ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో రెండేళ్లకోసారి రుసుము పెంచుకోవచ్చు
- ప్రభుత్వానికి విద్యా కమిషన్ సిఫారసులు

2లో






## గొంతు ఎండనీయొద్దు


* పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.39 కోట్లు
* గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటి తొట్టెల నిర్మాణం
* రద్దీ ప్రాంతాల్లో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాలి
* అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు


2లో

## ఉత్తరాంధ్రలో
# అంతర్జాతీయ వర్సిటీ

- జార్జియన్ నేషనల్ వర్సిటీతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- రూ.1,300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న జీఎన్‌యూ
- మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందం

2లో




## దేశంలోనే తొలి 'నైట్ సఫారీ'కి సన్నాహాలు

* రూ.1,500 కోట్లతో లఖ్‌నవూలో ప్రాజెక్టు

**సమయం న్యూస్, లఖ్‌నవూ:** చిమ్మచీకట్లను చీల్చుకుంటూ ప్రకృతిలో ప్రయాణం చేస్తుంటే.. రాత్రివేళల్లో వన్యప్రాణులు, ముఖ్యంగా నిశాచర జీవులను వాటి సహజ ఆవాసంలో గమనిస్తుంటే.. సరిగ్గా ఇలాంటి అనుభూతినే అందించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 'కుక్రైల్ నైట్ సఫారీ, అడ్వెంచర్ పార్క్' పేరిట దేశంలోనే తొలిసారి

తరువాయి 2లో

## ఇంటర్మీడియట్‌లో మొదటిసారిగా
# ఒక్క మార్కు ప్రశ్నలు



- ప్రథమ సంవత్సరం ప్రశ్నపత్రాల నమూనాను విడుదల చేసిన బోర్డు
- గణితం ఒకే పేపర్, 85 మార్కులకు భౌతిక, రసాయన, జీవశాస్త్రాలు
- సైన్సు గ్రూపుల్లో ఐదు పేపర్లే
- మొదటి ఏడాది విద్యార్థులకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు

2లో

# మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్ అంతర్జాతీయ సదస్సు'పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం. ఆరుగురికి చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి... రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

*** గత హామీలు... సామాజిక సమీకరణాలు**

విస్తరించనున్న మంత్రి పదవులకు నేతలను ఎంపిక చేసే అంశంపై.... ఎన్నికల సమయంలో పార్టీలో చేరికలప్పుడు ఇచ్చిన హామీలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుతం ఉన్న జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై రాష్ట్ర ముఖ్యనేతలందరి అభిప్రాయాలను తీసుకుని లోతుగా చర్చించినట్లు తెలిసింది. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దాంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలోనూ విస్తృతంగా చర్చ జరిగింది. తిరిగి పార్టీలో చేరేటప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఆయనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తోంది. చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. ఈయనకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరినట్లు సమాచారం. ఒకవేళ క్యాబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్‌సాగర్‌రావు తదితరుల పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉపసభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చీఫ్ విప్ పదవికి ఆదిశ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం... కోర్ కమిటీతో చర్చించి తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, త్వరలో కొత్తవారితో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

*** పీసీసీ కూర్పుపైనా చర్చ: మహేశ్‌కుమార్‌గౌడ్**

తమ పార్టీ పెద్దలతో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో గంటకుపైగా చర్చించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ అంశం ఏడాదికిపైగా సాగడానికి కారణమేంటని, ఏకాభిప్రాయం కుదరలేదా... అన్న విలేకర్ల ప్రశ్నలకు బదులిస్తూ "వారు అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారు. త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఉగాదిలోపు ఏమైనా నిర్ణయాలు ఉండే అవకాశముందా, మరో సమావేశమైనా ఉంటుందా, ఇదే చివరిదా అన్న ప్రశ్నలకు బదులిస్తూ... "అన్ని విషయాలపైనా చర్చించారు. మా నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారు. తుది నిర్ణయం ఏఐసీసీ తీసుకుంటుంది" అని మహేశ్‌కుమార్‌గౌడ్ ముగించారు. అయితే, సమావేశంలో మంత్రివర్గ విస్తరణపైనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రకటన వెలువడచ్చని సమాచారం.

# ప్రతి ఫౌండేషన్ స్కూల్‌లో ఏఐ ల్యాబ్

**సమయం న్యూస్, హైదరాబాద్:** 'ప్రైవేట్ పాఠశాల లేదా జూనియర్ కళాశాలలో విద్యార్థి చదువుతున్న సమయంలో తండ్రి లేదా సంపాదించే కుటుంబ సభ్యుడు చనిపోతే ఫీజు చెల్లించడం లేదన్న కారణంతో ఆ విద్యార్థిని మధ్యలో వెళ్లిపోవాలని బలవంతం చేయడానికి వీల్లేదు. ఆ విద్యాసంవత్సరం పూర్తయ్యేవరకు అలాంటి విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయకూడదు' అని ప్రభుత్వానికి తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసు చేసింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఫీజుల నియంత్రణ, మధ్యాహ్న భోజనం పథకం పటిష్ఠ అమలు, పాఠశాల విద్యలో తీసుకురావాల్సిన సంస్కరణలపై ప్రభుత్వానికి కమిషన్ వేర్వేరుగా నివేదికలు అందజేసింది. ఆ సిఫారసులపై ప్రభుత్వానిదే తుది నిర్ణయం. నివేదికలను కమిషన్ సోమవారం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. వీటిపై ప్రజలు సైతం అభిప్రాయాలను పంపొచ్చు.

**ముఖ్య సిఫారసులు**

- ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో రెండేళ్లకోసారి ఫీజులను సవరించుకోవచ్చు. వినియోగదారుల ధరల సూచిక (సీపీఐ) ఆధారంగా ఆ పెంపు ఉండాలి. హైకోర్టు విశ్రాంత జడ్జి ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయిలో ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి. కమిషన్ నిర్ణయించే రుసుములను రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు పాటించాలి.
- తరగతుల వారీగా ఫీజు నిర్ణయించాలి. అందుకు ప్రధానంగా 15 రకాల కొలమానాలను పరిగణనలోకి తీసుకోవాలి.
- నిబంధనలను ఉల్లంఘిస్తే విద్యాసంస్థల అనుమతులను కూడా రద్దు చేయాలని సంబంధిత అధికారులను కమిషన్ ఆదేశించాలి. ఉల్లంఘనలను గుర్తిస్తే విద్యార్థి ఫీజుకు రెట్టింపు మొత్తాన్ని యాజమాన్యం చెల్లించాల్సి ఉంటుంది. మొదటి నేరంగా రూ.5 లక్షలు, రెండో నేరంగా రూ.10 లక్షల వరకు జరిమానా విధించాలి. ఆ తర్వాత కూడా ఉల్లంఘనలు కొనసాగితే అనుమతులు రద్దు చేయాలి.

**మధ్యాహ్న భోజనం పథకంపై..**

- వారానికి 4 రోజులు కోడిగుడ్లు, రెండు రోజులు అరటి పండ్లు ఇవ్వాలి.
- ప్రస్తుతం 15 తరగతుల వారికి ఒక్కొక్కరికి ఇస్తున్న రూ.8.69 ధరను రూ.13.45కు పెంచాలి. 68 తరగతుల వారికి రూ.11.79 నుంచి రూ.18.60లకు, 9, 10 తరగతుల వారికి రూ.11.79 నుంచి రూ.19.14లకు పెంచాలి. దానివల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.151 కోట్ల అదనపు భారం పడుతుంది.
- ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలి. ఇందుకు ఏటా రూ.39 కోట్లు వ్యయమవుతుంది.
- మధ్యాహ్న భోజనానికీ విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలి.
- మధ్యాహ్న భోజన కార్మికులకు వారానికోసారి బిల్లులు చెల్లించాలి.
- ప్రతి పాఠశాలలో డైనింగ్ హాలు నిర్మించాలి.

**విద్యా సంస్కరణలివీ...**

- ప్రతి మండలంలో నర్సరీ నుంచి 2వ తరగతి వరకు ఉండే నాలుగు తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లు (టీఎఫ్ఎస్), నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యనందించే మూడు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు (టీపీఎస్) ఏర్పాటు చేయాలి. వాటిలో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి.
- ప్రతి ఫౌండేషన్ స్కూల్‌లో ఏఐ ల్యాబ్ ఉండాలి.
- విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి.
- ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మూసివేయకూడదు. అయితే, ఒకే ప్రాంగణంలో ఉన్నవాటిని ఒకే బడిగా విలీనం చేయాలి.
- ఒక గ్రామంలో జూనియర్ కళాశాల ఉంటే అదేచోట ఉన్న ఉన్నత పాఠశాలలను కాలేజీకి అనుసంధానం చేయాలి. దానివల్ల పిల్లలు పదో తరగతి తర్వాత చదువు మానేయకుండా ఇంటర్‌లోకి ప్రవేశించేందుకు అవకాశం ఉంటుంది.
- దేశవ్యాప్తంగా ఏకీకృత విధానం కోసం ఒకటో తరగతిలో ప్రవేశానికి ఆరేళ్ల వయసు నిండాలన్న నిబంధనను టీపీఎస్, టీఎఫ్ఎస్‌లలో అమలు చేయాలి.
- టీపీఎస్, టీఎఫ్ఎస్‌లలో విద్యాప్రమాణాలను నిర్దేశించడానికి, వాటి అమలును పర్యవేక్షించడానికి తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ ఏర్పాటు చేయాలి.

# ఇంటర్మీడియట్‌లో మొదటిసారిగా ఒక్క మార్కు ప్రశ్నలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే విద్యా సంవత్సరం (2025..26) నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో మొదటిసారిగా ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెడుతున్నారు. సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలోనూ ఇంటర్మీడియట్ విద్యామండలి మార్పులు చేసింది. ఈ మార్పుల వివరాలను జూనియర్ కళాశాలలకు పంపింది. మొదటి ఏడాదిలో జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) సిలబస్‌ను ప్రవేశపెట్టారు. పాఠశాల స్థాయిలో ఈ ఏడాది పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ వచ్చినందున దీన్ని వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్‌కు పొడిగించారు. ఇప్పటివరకు గణితం ఏ, బీ పేపర్లుగా 75 మార్కుల చొప్పున 150 మార్కులకు ఉండగా.. ఇక నుంచి పబ్లిక్ పరీక్షల్లో రెండూ కలిపి ఒక్క పేపర్‌గానే ఉంటుంది. మార్కులు సైతం వందకు కుదించారు. వచ్చే ఏడాది ప్రథమ సంవత్సరం విద్యార్థులు గణితం ఒక్క పేపర్‌గా వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది. భౌతిక, రసాయనశాస్త్రాలు ఇప్పటివరకు 60 మార్కుల చొప్పున ఉండగా.. ఇవి 85 మార్కులకు పెరిగాయి. మొదటి ఏడాదిలోని 15 మార్కులు, రెండో ఏడాదిలోని 15 మార్కులు కలిపి 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. బైపీసీలోని వృక్ష, జంతుశాస్త్ర సబ్జెక్టులు రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇస్తారు. ఇప్పటివరకు ఇవి విడివిడిగా ఉన్నాయి. ఇక నుంచి జీవశాస్త్రంగా పిలుస్తారు. ఇందులో 43 మార్కులకు వృక్ష, 42 మార్కులకు జంతుశాస్త్రం కలిపి 85 మార్కులకు ప్రశ్నపత్రం ఇస్తారు. సీఈసీ గ్రూపులో కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల చొప్పున ఒక పేపర్ ఉంటుంది.

*** సబ్జెక్టుల వారీగా ప్రశ్నపత్రాలు ఇలా..**

తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నపత్రాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఉంటాయి. ఆంగ్లం, కామర్స్‌లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. సైన్సు గ్రూపుల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి.

అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలు తీసుకొచ్చారు. సీబీఎస్ఈ విధానంలో వీటిని ప్రవేశపెట్టారు. గణితంలో సెక్షన్‌ఏలో ఒక్క మార్కు ప్రశ్నలు 12 ఇస్తారు. రెండు మార్కుల ప్రశ్నలు 10 ఇస్తారు. వీటిల్లో ఎలాంటి ఛాయిస్ ఉండదు. మిగతా 4, 8 మార్కుల ప్రశ్నల్లో ఛాయిస్ విధానం ఉంటుంది.

భౌతిక, రసాయన శాస్త్రం సబ్జెక్టుల్లో ఒక్క మార్కు ప్రశ్నలు తొమ్మిది, రెండు మార్కుల ప్రశ్నలు 14 ఇస్తారు. మిగతా 4, 8 మార్కుల్లో ఛాయిస్ ఉంటుంది. 85 మార్కుల చొప్పున పేపర్లు ఉంటాయి.

జీవశాస్త్రంలో వృక్ష శాస్త్రంలో ఐదు, జంతు శాస్త్రం నుంచి నాలుగు ఒక్క మార్కు ప్రశ్నలు ఉంటాయి. రెండు మార్కులకు సంబంధించి ఏడేసి చొప్పున 28 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. మిగతావి 4, 8 మార్కుల ప్రశ్నలు ఉంటాయి. రెండు సబ్జెక్టులకు సమాన వెయిటేజీ ఇచ్చారు.

రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం సబ్జెక్టుల్లో ఒక్క మార్కు ప్రశ్నలు పదేసి ఉంటాయి. రెండు మార్కులవి 15 ప్రశ్నలు ఇస్తారు. చరిత్రలో నాలుగు మార్కులకు సంబంధించి ఒక మ్యాప్ ఇస్తారు. కామర్స్‌లో కామర్స్, అకౌంటెన్సీకి కలిపి ఒక్క మార్కు ప్రశ్నలు 8 ఉంటాయి.

ఆంగ్ల భాష సబ్జెక్టులో ఒక్క మార్కు ప్రశ్నలు సెక్షన్‌బీలో 10, సెక్షన్‌సీలో 24 ఇస్తారు. అర్ధ మార్కు ప్రశ్నలు సెక్షన్ సీలో 32 ఉంటాయి. ఇందులో రెండు, నాలుగు, ఐదు, ఎనిమిది మార్కుల ప్రశ్నలు ఇస్తారు.

**79 సెలవులు**

వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొత్తం పనిదినాలు 314 కాగా.. ఇందులో 79 సెలవులు ఉన్నాయి. మిగతా 235 రోజులు తరగతులు కొనసాగుతాయి. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున విద్యా సంవత్సరంలోనూ మార్పు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి జూనియర్ కళాశాలలు పునఃప్రారంభమవుతాయి. ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహించి, 24 నుంచి జూన్ ఒకటి వరకు సెలవులు ఇస్తారు. దసరా సెలవులు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఉంటాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరిలో, పబ్లిక్ పరీక్షలు మార్చిలో ఉంటాయి. వచ్చే విద్యా సంవత్సరానికి మార్చి 18 చివరి పనిదినంగా ఉంటుంది.

## వేగంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

(మొదటిపేజీ తరువాయి)

లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకుంటే భవిష్యత్‌లో భవన నిర్మాణాలు, రిజిస్ట్రేషన్ల సందర్భంగా సమస్యలుండవు. క్రమబద్ధీకరణ చేయించుకునే వారి నుంచి మంచి స్పందన వస్తోంది. పురపాలకశాఖ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తిచేస్తుంది. రిజిస్ట్రేషన్ల శాఖకు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లేదా జిల్లా కలెక్టర్ల నుంచి ఎల్ఆర్ఎస్ సర్టిఫికెట్ పొందొచ్చు. గతంలోని లేఅవుట్లలో 10శాతం రిజిస్ట్రేషన్ పూర్తయితే మిగిలినవి క్రమబద్ధీకరణ అవుతాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో భూములు, స్థలాల బహిరంగ ధర, మార్కెట్ విలువల మధ్య హెచ్చుతగ్గులు ఉన్నాయి. వీటిని సవరిస్తాం. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక మార్కెట్ విలువ పెంపు ఉంటుంది. వచ్చేనెలలో కొత్త చట్టం, భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ ప్రక్రియలపై ప్రకటన చేస్తాం. ఎల్ఆర్ఎస్ కానిచోట్ల సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడుతూ సస్పెండవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఉగాది నుంచి పైలట్ పద్ధతిలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ పద్ధతిలో నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చేలా సేవలు అందుబాటులోకి తేనున్నాం. భూములు, స్థలాల రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ తప్పనిసరి చేయనున్నాం. దీనివల్ల క్రమేపీ ప్రతి భూమి సర్వే పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్‌కు రాని వాళ్లు భూమిని లేదా స్థలాన్ని సర్వే చేయించుకోవాలనుకుంటే ప్రభుత్వం సహకరిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తాం.

## జస్టిస్ వర్మ బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

యశ్వంత్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఈ నెల 20, 24వ తేదీల్లో సమావేశమైన కొలీజియం నిర్ణయం తీసుకుంది' అని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ తీర్మానాన్ని తన వెబ్‌సైట్లో పెట్టింది. కేంద్రం ఆమోదించాక జస్టిస్ వర్మ బదిలీ అమల్లోకి వస్తుంది. మరోవైపు ఢిల్లీ హైకోర్టు.. జస్టిస్ వర్మను విధులకు దూరం పెట్టింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ వెలువరించిన ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని సోమవారం కోర్టు ఒక నోటీసును విడుదల చేసింది. జస్టిస్ వర్మ నేతృత్వంలోని ధర్మాసనం చూడాల్సిన కేసులను జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్, జస్టిస్ హరీశ్ వైద్యనాథన్‌ల ధర్మాసనానికి అప్పగించారు. జస్టిస్ వర్మ నేతృత్వం వహించిన 3వ డివిజన్ బెంచ్‌ను జస్టిస్ ప్రతిభ ఎం సింగ్‌కు అప్పగించారు. అలహాబాద్ హైకోర్టుకు వర్మను బదిలీ చేయాలని కొలీజియం నిర్ణయించడాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ నిరసించింది. మంగళవారం నుంచి ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మహిళా మేస్త్రీలు

(మొదటిపేజీ తరువాయి)

మహిళలను ఎంపిక చేశారు. వీరికి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మండలం బండమీదిపల్లిలోని నిర్మితి కేంద్రంలో ఆరురోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు. రూ.5 లక్షల బడ్జెట్‌లో ఇంటిని నాణ్యతగా ఎలా నిర్మించాలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. మహిళలకు రక్షణ సామగ్రి అందించారు. శిక్షణ అనంతరం వీరికి ధ్రువపత్రం కూడా అందించనున్నారు.

## గొంతు ఎండనీయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అమరావతి పట్టణాల్లో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.39 కోట్లు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గ్రామాల్లోనూ నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రతపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి వడదెబ్బ మరణాలను నివారించాలని అన్నారు. రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య కనిపించకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కార్యాచరణ ప్రణాళికపై పురపాలక, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖలు, విపత్తుల యాజమాన్య సంస్థ అధికారులతో సచివాలయంలో సీఎం సోమవారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. 'మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, జనసమూహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు పెట్టాలి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే చోట్ల ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలి. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వశాఖల నుంచి సహకారం అందించాలి. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 తొట్టెల నిర్మాణం చేపట్టాలి' అని చంద్రబాబు ఆదేశించారు.

**పాఠశాలల్లో 'వాటర్ బెల్'**

'పాఠశాలల్లో విద్యార్థులకు వేసవిలో తాగునీరు అందుబాటులో ఉంచాలి. వాటర్ బెల్ విధానాన్ని విధిగా అమలు చేయాలి. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలి. డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షించాలి. గ్రామాల్లో నీటి లభ్యత పెరిగేలా ఉపాధి హామీ పథకంలో కుంటల నిర్మాణం, చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టాలి. వేసవిలో ఉపాధి కూలీలకు అదనపు పని దినాలు మంజూరు చేయాలి. ఉదయం 6 నుంచి 11 గంటల్లోపు కూలీలు పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకునేలా చూడాలి. కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల్లోపు బయట ప్రాంతాల్లో పనులు అప్పగించకుండా చూడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలను ఇప్పటి నుంచే చేపట్టాలి' అని అధికారులను సీఎం ఆదేశించారు.

## ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ వర్సిటీ

అమరావతి: విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ఎస్ఈయూ (జీఎన్‌యూ)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సోమవారం ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ.1,300 కోట్ల పెట్టుబడి పెడుతుంది. దీంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు పెట్టుబడి, సాంకేతికత, ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులో ఉంచడంలో జీఎన్‌యూ సహకారం అందిస్తుంది. ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల మార్పు, పరిశోధనలు, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. టెక్నాలజీ, బిజినెస్, హెల్త్, ఏఐ తదితర అత్యాధునిక ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు జీఎన్‌యూ శిక్షణ ఇస్తుంది.

## దేశంలోనే తొలి 'నైట్ సఫారీ'కి సన్నాహాలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ తరహా పార్క్ ఏర్పాటుకు యూపీ సర్కారు ముందుకొచ్చింది. పర్యాటక అభివృద్ధితో పాటు పచ్చదనం పెంపు, వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యంగా రూ.1,500 కోట్లతో రెండు దశల్లో లఖ్‌నవూలోని కుక్రైల్ రక్షిత అటవీ ప్రాంతం సమీపంలో దీన్ని అభివృద్ధి చేయనుంది. వచ్చే నెలలో పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రఖ్యాత 'సింగపూర్ నైట్ సఫారీ' స్ఫూర్తితో యూపీ ప్రభుత్వం 850కుపైగా ఎకరాల్లో ఈ ప్రాజెక్టు చేపడుతోంది. రూ.631 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న తొలి దశ పనుల్లో భాగంగా నైట్ సఫారీ, అడ్వెంచర్ పార్క్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఎన్‌క్లోజర్ల ఏర్పాటు, పర్యాటకులకు సౌకర్యాలు వంటివాటిపై దృష్టి సారించనున్నారు. 24 నెలల్లో పనులు పూర్తవుతాయని భావిస్తున్నారు.



# క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

నిజామాబాద్, మార్చి 24 : (సమయం న్యూస్) ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా టీ బీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి చేపట్టిన ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. టీ. బీ అంతం మనందరి పంతం.. క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదాం అని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యల గురించి, వ్యాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానం గురించి టీ బీ నియంత్రణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా టీ బీ నియంత్రణ విభాగం కో ఆర్డినేటర్ రవిగౌడ్, నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందికి క్రీడా పోటీలు

హైదరాబాద్, మార్చి 24: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఏప్రిల్ 7 నుండి 10 వరకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అదనపు కమీషనర్ యాదగిరి రావు తెలిపారు. ఇట్టి ఈవెంట్‌లో 150 మంది కార్పొరేటర్లు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు/ సిబ్బందికి మహిళలు, పురుషుల కేటగిరి లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలు విక్టరీ ప్లే గ్రౌండ్, ఉప్పల్ స్టేడియంలో 07042025 నుండి 10042025 వరకు ఉదయం, సాయంత్రం సెషన్లలో జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని లీగ్ మ్యాచ్‌లు 09042025 నాటికి పూర్తి చేయడం జరుగుతుందని, ఫైనల్స్ 10042025 న జరుగుతాయని తెలిపారు.

**నిర్వహించు క్రీడల వివరాలు:**

* క్రికెట్ (పురుషులు) - DRF ట్రైనింగ్ సెంటర్ గ్రౌండ్, ఫతుల్లా గూడ, నాగోల్
* కబడ్డీ (పురుషులు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* వాలీబాల్ (పురుషులు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* చెస్ (పురుషులు & మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు & మహిళలు) - ఉప్పల్ ఇండోర్ స్టేడియం
* మ్యూజికల్ చెయిర్ (మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* టెన్నికాయిట్ (మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* క్యారమ్స్ (పురుషులు & మహిళలు) - విక్టరీ ప్లే గ్రౌండ్
* లెమన్ & స్పూన్ రేస్ - విక్టరీ ప్లే గ్రౌండ్

**అథ్లెటిక్స్ – విక్టరీ ప్లే గ్రౌండ్**

* ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు టీంలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.
* మొదటి బహుమతి - ₹10,000
* రెండో బహుమతి - ₹6,000
* మూడో బహుమతి - ₹3,000 అందజేస్తారని తెలిపారు.
* ఆయా క్రీడల్లో ఆసక్తి గలవారు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.

# జిల్లాలో వరి పంటకు సమృద్ధిగా సాగునీరు

* **కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, మార్చి 24 (సమయం న్యూస్) :** సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కుల్చారం మండలం వరి గుంతం గ్రామం, కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామాలలో రైతులు పండించిన వరి పంట పొలాలను కలెక్టర్ పరిశీలించారు. దేవులపల్లి గ్రామం జంగం రమేష్ రెండు ఎకరాల వరి పంటను, వరి తుంగల గ్రామం ముత్యం గారి నరసింహులు 03 ఎకరాల వరి పంటను కలెక్టర్ పరిశీలించారు రైతులతో మాట్లాడుతూ పంట కోతకు వచ్చేందుకు పట్టేకాలం, సాగునీరు పొదుపుగా వాడే పద్ధతి, వరి పంటకు ఇంకా



ఎన్ని తడుల అవసరం, గత సంవత్సరం వరి పంట సాగు వివరాలు, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 68 ఫిర్యాదులు

* **ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు**



హైదరాబాద్, మార్చి 24 (సమయం న్యూస్) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు అడిషనల్ సిసిపి లు గంగాధర్ ప్రదీప్ లు పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ 26, ట్యాక్స్ సెక్షన్ 16, ఇంజనీరింగ్ విభాగం, హెల్త్ విభాగాలకు 4 చొప్పున, శానిటేషన్ విభాగానికి 3, యుబిడి, ఎలక్ట్రికల్, లేక్స్, ఐటీ విభాగాలకు 2 చొప్పున ఫిర్యాదులు అందగా, అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, ట్రాన్స్ పోర్ట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 52, సికింద్రాబాద్ జోన్ లో 18, శేరిలింగంపల్లి జోన్ లో 23, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో 2 అర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో యు బి డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,, వాటర్ వర్క్స్ జీఎం సాయి రమణ, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి హౌసింగ్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, ఈ ఈ రాజేశ్వర్ రావు, పి వి రమణ రావు, ఎస్.ఎన్.డి.పి ఈ ఈ వెంకటేశ్వరరావు, ఓ ఎస్ డి అనురాధ, ల్యాండ్ అక్విజిషన్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అమలు చేస్తున్న పథకాలు భేష్

**హైదరాబాద్, మార్చి 24 (సమయం న్యూస్) :** జిహెచ్ఎంసి ద్వారా నగరంలో అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దోహదపడుతున్నాయని ట్రైనీ ఐఏఎస్ లు అభిప్రాయపడ్డారు. 2023 సంవత్సరంలో ఐఏఎస్ లుగా ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపు అయిన ట్రైనీ ఐఏఎస్ లు పలు జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రజలకు అందిస్తున్న సేవలు, సంస్థ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల గురించి



జిహెచ్ఎంసి కి వచ్చిన ట్రైనీ అధికారులకు కూకట్ పల్లి జోనల్ అధికారి అపూర్వ చౌహాన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ శానిటేషన్, భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి), హెల్త్, వెటర్నరీ, ఎంటమాలజీ, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పి, సి.ఆర్.ఎం.పి పథకాలు, రెవెన్యూ, యు బి డీ, స్పోర్ట్స్, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నాలా పూడికతీత, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్, స్ట్రీట్ లైట్ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ తో పాటుగా వికారాబాద్ జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా పని చేసిన మిస్ ఉమా హారతి, నారాయణపేట్ లో పనిచేస్తున్న మిస్ గరిమ నారుల, ఈ ఈ యస్ ఎస్ డి మనోజ్ (సంగారెడ్డి), అజయ్ యాదవ్ (కరీంనగర్), సాకేత్ కుమార్ (నిజామాబాద్), అభిగ్యాన్ మాల్వియా (ఆదిలాబాద్), మృణాల్ శ్రేష్ఠ (ఖమ్మం జిల్లా) అసిస్టెంట్ కలెక్టర్లు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోర్స్ డైరెక్టర్ డా.కందుకూరి ఉషా రాణి, జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి లో 99 దరఖాస్తులు

**ఆదిలాబాద్ మార్చి 24 (సమయం న్యూస్) :** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదులలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యల పై అర్జీలను కలెక్టర్ కు అర్జీదారులు విన్నవించుకున్నారు. అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా వింటూ పరిష్కార దిశగా సంబంధిత అధికారులు సమస్యల పై స్పందిస్తూ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి , వెంటనే పరిష్కారమయ్యేది, కానిది తెలియజేయాలని, కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్జీదారుని సమస్య పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు వచ్చాయని, శాఖల అధికారులకు అందిస్తూ దరఖాస్తుదారుని సమస్యను బట్టి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ గ్రీవెన్స్ లో రెవెన్యు డివిజనల్ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజా సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించండి

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ మార్చి 24 (సమయం న్యూస్):** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా అధికారులందరూ సమయానికి ప్రజావాణి కి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

* **టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష



అభినవ్ పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 8 మంది దరఖాస్తుదారులు వివిధ ప్రాంతాలనుండి తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. దూరప్రాంత ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు టెలిఫోన్ ప్రజావాణి అర్జి దారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

www.epapersamayam.com APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



## సంపాదకీయం

# ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్టా ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా.. ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.






## పాలకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**మార్చి24 (సమయం న్యూస్) :** పాలకొండ మండలంలో పాలకొండ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు గౌరవనీయులు పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి బొమ్మాలి భాను సుధాకర్ గారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పాలకొండ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ గారు హాజరై మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవసరమైన కార్యక్రమాలను జరపడానికి, మండలంలో వివిధ గ్రామాలకు తారు రోడ్లు సిసి రోడ్లు నిర్మాణము, సిసి వీధి రోడ్లు నిర్మాణము డ్రైనేజీల నిర్మాణము మొదలైన కార్యక్రమాలకు విరివిగా అవసరమైన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాబడుతూ ముందుకు తీసుకెళ్లాలని కృత నిశ్చయముతోఉన్నట్టు తెలియజేశారు. మండల అభివృద్ధికి మండల స్థాయి అధికారులు గ్రామ మండల స్థాయి ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్లాలని నిర్దేశించడం జరిగింది. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆధ్వర్యంలో, అధ్యక్షులు వారి అనుమతులతో పలు అంశాలకు సంబంధించిన తీర్మానాలు ఆమోదించడం జరిగింది .కార్యక్రమంలో పాలకొండ వైస్ ఎంపీపీ వాకమూడి అనిల్ కుమార్, ఎంపీడీవో ఎం.వి రంగారావు, పాలకొండ తాసిల్దార్ గారు , మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ కర్నేన అప్పలనాయుడు గారు & జాడ శ్రీధర్ గారు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో మండలానికి సంబంధించిన పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు, పాత్రికేయ సోదరులు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు వీరఘట్టం సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసి సమావేశం విజయవంతం అవ్వడానికి సహకరించారు.

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

- : జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్
- * కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను సీజ్ చేసిన అధికారులు




**కాల్వ శ్రీరాంపూర్, మార్చి 24: (సమయం న్యూస్) ;** లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్) ఫారం బి లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.





## రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ మార్చి 24(సమయం న్యూస్) :** రైతులు ఎల్లప్పుడూ వరినే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు కూడా వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.వరిలోసన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు.ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తిప్పర్తి పిఎసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు . కాలువలు మరమ్మతు చేయించడం, నాగార్జునసాగర్ తో పాటు, ఉదయ సముద్రం ద్వారా 2 పంటలకు నీరు విడుదల చేయడం వల్ల సాగునీటి విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, ప్రత్యేకించి తిప్పర్తి జంక్షన్ ను అభివృద్ధి చేయడంతో పాటు, రోడ్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి వయో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు,తేమ కొలిచే యంత్రాలు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి తెలియజేయాలన్నారు.ధాన్యం కొనుగోలులో అక్రమాలను అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సన్నధాన్యం పండించడంపై దృష్టి పెట్టాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తదితరులు మాట్లాడారు . డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో సి సి రోడ్ పనులు

**తొగుట మార్చి 24 (సమయం న్యూస్) :** మండలం లోని వెంకట్రావుపేటలో మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి సహకారంతో పది లక్షల సిసి రోడ్డు ప్రారంభించిన వెంకటరావుపేట్ మాజీ ఎంపీటీసీ కంకణాల నరసింహులు, బిజెపి మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, కత్తుల రమేష్, నంట స్వామి రెడ్డి, స్వామి గౌడ్ , కార్యదర్శి రవికుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ డి పెంటోజి ,కత్తుల నరేష్ ,పిట్ల వెంకటి , శివయ్య మురళి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# ఏకాగ్రత, పట్టుదలతో విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

* **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ మార్చి 24 (సమయం న్యూస్) :** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మ గూడెం, ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహం, గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ హైస్కూల్ (ఈఎంఆర్ఎస్) సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని



చర్యలు తీసుకోవాలని సూచించారు, పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని సూచించారు, ప్రతీ సబ్జెట్ వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చాలని, స్టడీ ఆవర్ లో ఉన్నా పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు, అలాగే ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరూ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు. రాత్రి సమయాలలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి క్రిమి కీటకాలు, విషపురుగులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలని సూచించారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత వార్డెన్లు ఉపాధ్యాయులు ఉన్నారు.

## బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతనాలు చెల్లించండి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 24 (సమయం న్యూస్) :** బయో మెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది తప్పనిసరిగా ఉదయం మరియు సాయంత్రం నిర్దేశిత సమయం ప్రకారం బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికా రులు తమ కార్యాలయాల్లో సిబ్బంది యొక్క బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించి, విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమయాన్ని కచ్చితంగా పాటిస్తూ పనితీరును మెరుగుపరిచే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. సమయ పాలన పాటించడం వలన ప్రజలకు మరింత పారదర్శకత సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మార్చి24( సమయం న్యూస్) :** వేసవిలో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీకి ట్యాంకర్ ను ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరా వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలిపారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు చలి నుండి కాపాడడం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థ జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్, వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# టీబి రహిత తెలంగాణ కై కృషి చేయాలి

**హైదరాబాద్ ను క్షయ రహిత నగరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**టీబీ కేసులను గుర్తించి త్వరగా నివేదించడం, వ్యాధిపై అపోహలను తొలగించాలి**

**బాధితులు భయపడకుండా సరైన చికిత్స పొందేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**హైదరాబాద్ మార్చి24 (సమయం న్యూస్) :** టిబి రహిత తెలంగాణ, భారత్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం,ప్రపంచ టీవీ దినోత్సవమును పురస్కరించుకొని హైదరాబాద్ చేస్తా ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ కేసులను గుర్తించి త్వరగా నివేదించడం మరియు క్షయవ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరమని స్పష్టం చేశారు. "హైదరాబాద్‌ను క్షయవ్యాధి రహిత నగరంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలి. టీబీ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడానికి ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన మోతదులో ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా,బాధితులు భయపడకుండా, వివక్ష లేకుండా సరైన చికిత్స పొందేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అని ఆయన పేర్కొన్నారు. టీబి రహిత హైదరాబాద్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్నీ తప్పనిసరిగా తమ దగ్గర నమోదైన టీబీ కేసులను అధికారికంగా ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ప్రైవేట్ వైద్యులు కూడా టీబీ కేసులను నమోదుచేయడం కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని, ని క్షయ్ పోర్టల్ లో 150 శాతం నమోదు చేసేలా లక్ష్యం నిర్దేశించుకోని చురుకుగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా బాగా సేవలందించిన ఉద్యోగులకు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, డా. రాజేశ్వరి మరియు డా. స్నేహ శుక్లా మాట్లాడుతూ, టీబీ వ్యాధి ప్రబలుతున్న తీరును, అలాగే అంతర్జాతీయ స్థాయిలో తీసుకుంటున్న వ్యూహాలను వివరించారు. డా. శ్రవణ్ కుమార్ ఛెస్ట్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల గురించి వివరించారు. టిబి సంస్థ డైరెక్టర్ రమేష్ ప్లాన్ ఇండియా, మహావీర్ పీపీఎం ఎన్జిఓ, బవ్యా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తమ సామాజిక సేవా కార్యక్రమాలను, రోగుల పునరావాసం మరియు ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యాలపై వారి కృషిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని, టీబీ నిర్మూలనకు తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, టీబీ కేసుల నివేదికలను బలోపేతం చేయడానికి, మరియు క్షయవ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడానికి కృషి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జే. వెంకటి, రాష్ట్ర మహమ్మారి శాస్త్రవేత్త డా. రాజేశ్వరి, WHO కన్సల్టెంట్ డా. స్నేహ శుక్లా, ఛెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శ్రవణ్ కుమార్, TB అలర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మిస్టర్ రమేష్, అలాగే ప్లాన్ ఇండియా NGO, మహావీర్ PPM NGO, బవ్యా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం (NTEP) సిబ్బంది పాల్గొన్నారు. JMJ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో వారడ
ఇందిరమ్మ- 88652/- అలజంగి కౌశిక్ - 86015/-
ద్రాక్షవరపు శివ -66900-
అంపిలి యువన్ నాయుడు -101094/-
ఇప్పిలి లక్ష్మి -51433
లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు పంపిణీ

* **తాజా మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి ముదిరాజ్**

**తొగుట, మార్చి 24, సమయం న్యూస్ :** తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన అంబిగళ్ళ శ్యామల గజేందర్ దాంపతుల కూతురు రుచిత వివాహానికి హాజరై పుస్తే మట్టెలు అందజేశారు ఈ సందర్భంగా వేల్పుల స్వామి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గజేందర్ కూతురు వివాహానికి సహాయం అడగడంతో తనవంతు సహాయంగా పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామ యువకులు బీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి. బుర్ర ఎల్లా గౌడ్ కిషన్ రాము తదితరులు పాల్గొన్నారు.



## సేవాగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ

* **సంతోషం వ్యక్తం చేస్తున్న దామరంచ గ్రామ పత్తి కుంట చెరువు ఆయ కట్టు రైతులు**

**వెల్దుర్తి, మార్చి 24, సమయం న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో పత్తి చెరువుపునరుద్ధరణ కార్యక్రమాన్ని సెహగల్ ఫౌండేషన్ సంస్థ చేపట్టింది. చెరువులలో పేరుకుపోయిన మట్టి, పూడికను తీసి రైతుల పొలాల్లోకి తరలిస్తున్నారు. నల్ల మట్టి రైతుల పొలాలకు తరలించడం ద్వారా భూసారం పెరిగి రైతుకు లాభం చేకూరుతుందని, మరోవైపు మట్టిని రోడ్డు నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. అటు చెరువుల పునరుద్ధరణ ఇటు, రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. మరోవైపు చెరువుల పునరుద్ధరణలో భాగంగా కట్ట వెడల్పు పనులను చేపట్టారు., రైతుల పంటల రక్షణ కోసం చర్యలు చేపడుతున్నట్టు వారు తెలిపారు. చెరువు లో 20వేల మిలియన్ లీటర్ల నీటి సామర్థ్యానికి పెంపొందిస్తున్నట్టు సేవగల్ ఫౌండేషన్ అధికారులు తెలిపారు పత్తి కుంట చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని ఆయకట్టు రైతులను సంప్రదించగా ముఖ్యంగా పత్తికుంట చెరువు పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టిన సేవాగల్ ఫౌండేషన్ సంస్థకు మా దామరంచ గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పత్తి కుంట చెరువు మర మత్తులు చేపట్టారు అంటే రైతులం ఎంతో సంతోషిస్తున్నామని గతంలో వర్షాకాలంలోనే పత్తి కుంట చెరువులో నీరును చూసే వారమని సేవాగల్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి చెరువు పనుల తో రానున్న వర్షాకాలంలో చెరువులో నీరు నిండితే చెరువులో



పడినటువంటి వర్షపు నీరు వృధా కాకుండా చెరువు చుట్టూ నీరు ఎక్కడ పోకుండా చెరువు కట్టకు తగినటువంటి సామర్ధ్యాన్ని రోడ్డు వేసి నీటిని వృధా కాకుండా పనులను చేపడుతున్నారని వారు తెలియజేశారు సేవగల్ ఫౌండేషన్ రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను తెలుసుకొని ఇలాంటి కార్యక్రమాన్ని మొదలు పెట్టారని మా గ్రామంలో జరుగుతున్నటువంటి చెరువు కట్ట పునరుద్ధరణ కార్యక్రమాన్ని మండలంలోని చెరువు ఆయకట్ట సమీపంలో ఉన్నటువంటి రైతులు కూడా వారిని సంప్రదించి మీ యొక్క సమస్యలను తీర్చుకోవాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు.



## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్


**అంబర్ పేట, మార్చి 24, సమయం న్యూస్:** అంబర్ పెట్ డివిజన్ ఓవైసీ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ గారు మరియు అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గారు అంబర్ పెట్ సెక్టర్ సిఐ అశోక్ గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా రోజా ఉండడం వారికి తోచిన విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం, కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులంతా ప్రతి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణములో సంతోషంగా కలిసి మెలసి జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక బస్తీ ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, అమీర్, మోసిన్,సంతోష్ చారి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రికెట్ అభివృద్ధే లక్ష్యంగా టీడీసీఏ కృషి

: **ఎంపీ వద్ది రాజు రవిచంద్ర**

అంబర్ పేట, మార్చి,24, సమయం న్యూస్: హైదరాబాద్: రాష్ట్రంలో గ్రామీణ క్రికెట్ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ డిస్ట్రిక్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) చేస్తున్న కృషిని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. ఎన్నో ఏళ్లగా గ్రామీణ క్రికెటర్ల అభ్యున్నతి కోసం కష్టపడుతున్న టీడీసీఏ వ్యవస్థాపక చైర్మన్, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి సేవలను రవిచంద్ర ప్రశంసించారు. సోమవారం శంషాబాద్‌లోని తొండుపల్లిలో అమెరికా అండర్ 17 యూత్ అకాడమీ జట్టు (ఏవైసీఏ)తో టీడీసీఏ నిర్వహిస్తున్న వన్డే టోర్నమెంట్‌ను రవిచంద్ర ప్రారంభించారు. ఈ టోర్నీలో ఏవైసీఏ జట్టుతో పాటు తెలంగాణ రూరల్ రైజర్స్, పాంథర్స్, వారియర్స్ టీమ్‌లు పాల్గొంటున్నాయి. తొలుత కొద్దిసేపు సరదాగా క్రికెట్ ఆడిన రవిచంద్ర ఆతర్వాత టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ క్రికెట్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న టీడీసీఏను రాష్ట్రంలోని క్రికెట్ ప్రేమికులందరూ ఒక తాటిపైకి వచ్చి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉన్నారని, వారిని వెలుగులోకి తీసుకురావాలంటే ఇలాంటి టోర్నీలు సాధ్యమైనన్ని ఎక్కువ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. టీడీసీఏ ఈ బాధ్యతను భుజానికెత్తుకోవడం గ్రామీణ క్రికెటర్లకు శుభపరిణామం అన్నారు. అనంతరం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్ల ఆశయాలు, ఆకాంక్షలు ముందుకు తీసుకెళ్లగలిగేది టీడీసీఏ మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ కాకుండా మిగిలిన తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా టీడీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయమై బీసీసీఐతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవైసీఏ అధ్యక్షుడు కొలిపాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటు



దిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్పీకర్ ఓం బిర్లా అనుమతితో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ.. ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం క్యాంటీన్‌లో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసింది. సంగం 1, 2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా ఇటీవల అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28 వరకు స్టాళ్లను ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించారు.

## 4వ KIO జాతీయ కరాటే చాంపియన్ షిప్ 2025

**అంబర్ పేట, మార్చి 24, సమయం న్యూస్:** 4వ KIO జాతీయ కరాటే చాంపియన్ షిప్ 2025 హైదరాబాద్ లో జరగనుంది. హైదరాబాద్: తెలంగాణలోని ప్రతిష్టాత్మక గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మార్చి 26 నుంచి 29 వరకు 4వ KIO జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ 2025 జరగనుంది. పురుషులు, మహిళల కోసం సీనియర్, అండర్ 21, పారా కరాటే కేటగిరీలను ప్రదర్శించే ఈ ప్రీమియర్ ఈవెంట్లో దేశవ్యాప్తంగా 1,500 మందికి పైగా పాల్గొంటారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోని కరాటే డూ ఇండియా ఆర్గనైజేషన్ (KIO)కు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ 4వ KIO జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ 2025ను నిర్వహిస్తోంది.



* 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు పారా మిలటరీ జట్లు 49 కేటగిరీల్లో జాతీయ టైటిల్ కోసం పోటీపడతాయి. సాంకేతిక అధికారులు సహా మొత్తం 1500 మంది సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.
* 27.03.2025 గురువారం జరగబోయే ఈ కార్యక్రమానికి, శ్రీ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
* 28.03.2025 శుక్రవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, తెలంగాణ కరాటే డూ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారు.
* 29.03.2025 న శనివారం జరగబోయే ముగింపు కార్యక్రమానికి, శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి, గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.
* శ్రీ. బి.మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (KIO) ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, 4 వ కియో జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ హైదరాబాద్లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రపంచ ఛాంపియన్ షిప్, ఆసియా ఛాంపియన్ షిప్ మరియు దక్షిణాసియా ఛాంపియన్ షిప్ లకు తెలంగాణ క్రీడాకారులను గుర్తించి వారికి అవకాశాలను మెరుగుపర్చడానికి ఈ పోటీలు దోహదం చేస్తాయనిఅన్నారు.
* శ్రీ. కె.శివసేనారెడ్డి, గౌరవ చైర్మన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మాట్లాడుతూ ఈ పోటీలు విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదిక కానుందని ఆయనన్నారు.

## ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నం ఘటన...

### బాధితురాలిని పరామర్శించిన రైల్వే ఎస్పీ చందనదీప్తి

* **గాంధీ ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన రైల్వే ఎస్పీ**
* **బాధితురాలు సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళుతున్న సమయంలో ఘటన జరిగిందని వెల్లడి**
* **యువతి ప్రాణాపాయస్థితి నుంచి బయటపడిందన్న ఎస్పీ**

ఎంఎంటీఎస్ రైలులో జరిగిన అత్యాచారయత్నం ఘటనపై రైల్వే పోలీసు ఎస్పీ చందనదీప్తి మీడియాతో మాట్లాడారు. గాంధీ ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, నిన్న సాయంత్రం 26 ఏళ్ల యువతి ఎంఎంటీఎస్ రైలులోని మహిళా కంపార్టుమెంటులో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళుతుండగా ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. సికింద్రాబాద్‌లో ఆమె ఎక్కినప్పుడు ఇద్దరు మహిళలు ఉన్నారని, వారు అల్వాల్ స్టేషన్ వద్ద దిగిపోయారని తెలిపారు. అదే కంపార్టుమెంటులో ఉన్న వ్యక్తి తన వద్దకు వచ్చి గట్టిగా పట్టుకున్నట్లు యువతి తెలిపిందని, ఆ సమయంలో ఆమె ఒంటరిగా ఉందని అన్నారు. అతను ఏమైనా చేస్తాడేమోననే భయంతో యువతి రైలులో నుంచి దూకేసిందని ఎస్పీ తెలిపారు. నిందితుడిని గుర్తు పట్టలేనని బాధితురాలు చెబుతోందని, కానీ అతను ఎక్కడ ఎక్కాడో చెప్పగలనని తమకు తెలిపిందని ఆమె



వెల్లడించారు. యువతి ప్రాణాపాయస్థితి నుంచి బయటపడిందని ఎస్పీ తెలిపారు. నాలుగు ప్రత్యేక బృందాలతో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.









# ప్రకృతి అందాలు... మనకే!

పచ్చదనం మెచ్చని మనసుండదేమో! అందుకే మనసు బాగోకపోయినా, ఒత్తిడి నలిపేస్తున్నా అలా ప్రకృతి ఒడిలోకి వెళ్లొచ్చే వారెందరో. జీవం ఉట్టిపడినట్టుగా ఉండే ఆ పచ్చందం మనసుని మాయ చేయగలదు. ఆనందాన్ని నింపేయగలదు. అంతటి శక్తి ప్రకృతిది. అయితే వేసవిలో ఆ హాయి వెతకడమే కాస్త కష్టం. పైగా కోరినప్పడల్లా అటవీ ప్రాంతాల వద్దకు వెళ్లడమూ అందరికీ సాధ్యపడదు. అందుకే వేసవి వస్తోందంటే ఫ్యాషనిస్టుల కళ్లు ప్రకృతి ప్రేమికులవైపే వెళతాయి. వారిని ఆకర్షించడానికి ప్రయోగాలు చేసేలా చేస్తాయి. అందుకు ఉదాహరణలే ఈ దుస్తులు. ప్రకృతికి మరిన్ని రంగులద్ది నేరుగా దుస్తులపై చేర్చినట్టు లేవూ? నేచర్ ప్రింట్స్, ఫారెస్ట్ థీమ్, ఫ్లోరా అండ్ ఫానా, గ్రీనరీ... చెప్పకొంటూ వెళ్లాలే కానీ ఈ థీమ్‌లకు కొదవే ఉండదు. షార్ట్ ఫ్రాక్, జీన్స్ టాప్, మిడ్ లెంత్ ఫ్రాక్, చీరలు, గాగ్రా... అన్నింటా ఈ అందాలకు చోటిచ్చారు. కళ్లను ఆకర్షిస్తూ మనసును శాంతింపజేస్తూ భలేగున్నాయి కదూ! ఈ వస్త్ర కాన్వాసులను ధరించి మనమూ వన కాంతల్లా మెరిసిపోదామా మరి?

















# MOVIE TIME

## మన అవార్డులను లాగేసుకుంటున్నారు : దీపికా పదుకొణె

**టాకీస్:** మన దేశంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న నటీనటులున్నారనీ, అయితే చాలాసార్లు మనకు రావలసిన అవార్డులను లాగేసుకున్నారని దీపికా పదుకొణె కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారతదేశం సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు ఏమాత్రం గుర్తింపు రాలేదు. 'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్‌లను లాగేసుకున్నారు. 'ఆర్ఆర్ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను.



నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఇది మన సినిమా అని ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం కలిగింది. ఆ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను ఈ ఏడాది అడ్రియన్ బ్రాడీ ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలిచినందుకు నేను సంతోషించాను" అని అన్నారు. 2023 ఆస్కార్ వేడుకలో 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని నాటునాటుని పాటనుఉ దీపిక ప్రేక్షకులకు పరిచయం చేశారు. 'దు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్ఆర్ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడం విశేషం.




## ఆమె అందానికి హద్దులు లేవు

టాకీస్: అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్ముడు అభిమానులు.

## ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్

**టాకీస్:** సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా



26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు.

## వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

### హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ

**టాకీస్:** టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్.






ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.

## మీడియాపై దియా చక్రవర్తి ఆగ్రహం

### రియాకు మీడియా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**టాకీస్:** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణం వెనుక రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందని మీడియాలో సైతం వరుస కథనాలు వచ్చాయి. అయితే, తాజాగా ఈ కేసులో రియా ప్రమేయం లేదని సీబీఐ తేల్చింది. ఈ మేరకు రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది. తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తోంది. పలువురు నెటిజన్లు, ప్రముఖులు రియాకు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నటి దియా మీర్జా సైతం మీడియాపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుశాంత్ సింగ్ అనుమానాస్పద మరణంపై అప్పట్లో రియా చక్రవర్తిని దోషిగా చూసే ప్రయత్నం జరిగిందన్నారు. రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందనే కోణంలో మీడియా సైతం వరుస కథనాలు ప్రచురించిందని మండిపడ్డారు. ఆ ప్రచారంతో రియా కుటుంబం అవమానాల పాలైందన్నారు. అయితే, రాజ్‌పుత్ మరణం వెను కెలాంటి కుట్ర లేదని సీబీఐ తేల్చిందని గుర్తు చేశారు. అప్పట్లో ఆమెను నిందితురాలిగా చూపించే ప్రయత్నం చేసినందుకు రియా, ఆమె కుటుంబానికి మీడియా క్షమాపణలు చెప్పాలని దియా మీర్జా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు.



## లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..

### మిల్కీబ్యూటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్



**టాకీస్:** తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర.



## కుర్రాళ్ల మతిపోగొడుతున్న బాంధవి శ్రీధర్

టాకీస్: బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.